నేడు బాబ్లీగేట్లు ఎత్తివేత

- ఎస్ఆర్ఎస్‌పిలో 15 టిఎంసిల నీరు నిల్వ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్ఆర్ఎస్‌పి ఎగువన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీప్రాజెక్ట గేట్లు నేడు(జులై 1వ తేదీన) తెరుచుకోనున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి ఏడాది వర్షాకాలంలో జులై 1వ తేదీ నుంచి అక్టోబర్ 28వ తేదీ వరకు గేట్లు తెరవనున్నారు. తర్వాత మూసివేస్తారు. దాంతో పాటు మార్చి 1వ తేదీనా తాగునీటి అవసరాల కోసం ఒకసారి గేట్లు తెరుస్తారు. బాబ్లీకి మొత్తం 14 గేట్లు ఉండగా మహారాష్ట్ర, తెలంగాణ అధికారుల సమక్షంలో మొత్తం గేట్లు తెరవనున్నారు. కాగా ప్రస్తుతం బాబ్లీప్రాజెక్టులో 0.3 టిఎంసిల నీరుమాత్రమే నిల్వ ఉంది.

ఎస్ఆర్ఎస్‌పిలో 15 టిఎంసిల నీరు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 15 టిఎంసిల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి ప్రస్తుతం 1817 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1064.7 అడుగుల (15.671 టిఎంసిల) నీరు నిల్వ ఉంది. గతేడాది ఇదే సమయంలో 1059.60 అడుగుల 10.188 టిఎంసిల నిరు నిల్వ ఉంది.

భారత్ ప్రతిష్టను దిగజారుస్తున్న మోడీ

- దిగుమతి సుంకాలు.. పాలస్తీనా విషయంలో రాజీ ధోరణి
- తెలంగాణలో బిజెపి గెలుస్తుందనడం హాస్యాస్పదం : ఎస్ వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రపంచంలో భారత్ పరువు, ప్రతిష్టలను కేంద్ర ప్రభుత్వం మంటగలుపుతోందని, ప్రధాని మోడీ ట్రంప్ బెదిరింపులకు జీ హుజూర్ అంటున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. భారత దేశానికి ఒకప్పుడు అలీనోద్యమాన్ని నడిపిన చరిత్ర ఉందని, మోడీ ప్రధాని అయ్యాక భారత్ పరువును పల్చన చేస్తున్నాడని దుయ్యబట్టారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ విషయంలో తాను బెదిరించడం వల్లనే రెండు దేశాలు రాజీకి వచ్చాయని ట్రంప్ ప్రకటన చేయడంతో భారత్‌కు మర్యాద లేకుండా పోయిందన్నారు. అలాగే, అమెరికా నుంచి భారత్ విద్యార్థులను చేతులకు సంకెళ్లు వేసి తరిమేసిన విషయంలోనూ మోడీ ట్రంప్‌తో మాట్లాడకుండా ఆయనతో చర్చలు జరిపి అదానీపై కేసులు పెట్టకుండా మాట్లాడుకున్నారని ఆరోపించారు.

సరుకుల దిగుమతి విషయంలోనూ ఇండియా పన్నులు తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేస్తే మోడీ ఆటోమొబైల్స్ వస్తువులపై సుంకాల్ని తగ్గించిందన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తుంటే మోడీ ఇజ్రాయిల్‌తో దోస్తీ చేస్తున్నారని, గతంలో భారత్ ఎప్పుడైనా పాలస్తీనాకే మద్దతు తెలిపిందని, బిజెపి ప్రధానిగా ఉన్న వాజ్‌పాయ్ కూడా అదే వైఖరి అనుసరించారని గుర్తు చేశారు. ఇరాన్ ప్రభుత్వానికి ఉన్న ధైర్యం ప్రధాని మోడీకి ఈసమెత్తు కూడా లేదని తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ వీరయ్య

ప్రభుత్వ సభను రాజకీయ వేదిక చేయడం తప్పు

పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభం పేరిట నిర్వహించిన ప్రభుత్వ అధికారిక సభను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తమ పార్టీ రాజకీయ వేదికగా మార్చుకుని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సబబు కాదని వీరయ్య అన్నారు. బిఆర్ఎస్ మాదిరే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందంటూ, తెలంగాణ ఢిల్లీ కాంగ్రెస్‌కు ఎటిఎంగా మారిందని విమర్శించడం దారుణమన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సున్నితంగా స్పందించినప్పటికీ సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం అమిత్‌షా విమర్శలపై స్పందించాల్సిన అవసరముందన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. పసుపు బోర్డును మూడు సార్లు ప్రారంభించడం విడ్డూరంగా ఉందన్నారు. 11 ఏళ్ల తర్వాత బిజెపి ప్రభుత్వానికి పసుపు బోర్డు గుర్తుకు వచ్చిందని, ఇన్నాళ్లు రైతులు చేసిన పోరాట ఫలితంగానే బోర్డు వచ్చిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సింహులు, జిల్లా కమటీ సభ్యులు కృష్ణ పాల్గొన్నారు.

పసుపుబోర్డు సరే..నిధులేవి?

- ముందస్తు అరెస్టులు దుర్మార్గం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజామాబాద్‌లో పసుపు బోర్డు పనుల అభివృద్ధికి కేంద్రం ఎలాంటి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా ఎలాంటి నిరసనలకు, ఆందోళనలకు వామపక్ష పార్టీలు పిలుపులివ్వలేదని తెలిపారు. అయినా సిపిఎం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబుతో పాటు, మిగతా నాయకులను, కార్యకర్తలను, ఇతర వామపక్ష పార్టీల నాయకులను ముందురోజే అరెస్టు చేసి నిర్భింధించడం దుర్మార్గమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికే పద్ధతుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పూనుకోవటం తగదని హితవు పలికారు. రాష్ట్రంలో కొంత మంది బిజెపి ఎమ్మెల్యేలను, ఎంపిలను గెలిపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని తెలుసుకోకుండా తెలంగాణలో తాము అధికారంలోకి రాబోతున్నామంటూ అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఉన్న సీట్లే గల్లంతవుతాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఏం చేసిందని గెలుస్తామని కలలుగంటుందో స్పష్టం చేయాలని నిలదీశారు. నిజామాబాద్ ప్రాంతంలో పసుపు ఎక్కువ ఉత్పత్తి అవుతుందని అమిత్‌షా చెప్పినప్పటికీ, ఆ బోర్డుకు కావాల్సిన యంత్రాలు తదితర పరికరాలకు ప్రతిపాదనలు, కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పసుపు బోర్డు ప్రాంతంలోని రైతుల సమస్యలపై, కనీస మద్దతు ధరపై ఒక్క మాట కూడా మాట్లాడక పోవటం బిజెపి రాజకీయ విధానంలో భాగమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నిధులివ్వలేదని, జాతీయ హోదా కూడా ఇవ్వలేదని తెలిపారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి, రైల్వే కోచ్ ఏర్పాటుకు నిధుల కేటాయించలేదని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని చెప్పి బిజెపి ఎంఎల్ఏగా గెలిచిన పాయల్‌శంకర్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని గుర్తు చేశారు. ఆదిలాబాద్ అడవి ప్రాంతంతో పాటు, ఆసిఫాబాద్‌లోని 10మండలాల్లో దాదాపు ఏడు లక్షల ఎకరాల భూమినంతా కాజేసే కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, గిరిజనులనంతా ఆ ప్రాంతాల నుంచి తరిమేసే కార్యక్రమానికి పూనుకుంటున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జిఒని తెచ్చిందని, రాష్ట్ర అభివృద్ధికి, హక్కులకు, నిధులకు, సామాజిక న్యాయానికి, రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి వ్యతిరేకంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు. ఈ నేపథ్యంలో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్న బిజెపిని ఓడించడానికి సిపిఎంతో సహా, ఇతర వామపక్ష పార్టీలు కలిసి పనిచేస్తాయని తెలిపారు.

ఆర్‌టిసిలో అధునాతన సంస్కరణలు

- ఒఆర్ఆర్ లోపల కాలనీలకు బస్సులు
- బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ : మంత్రి పొన్నం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్‌టిసి సంస్థలో అధునాతన సంస్కరణలు తీసుకొస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ ఆర్‌టిసి బస్ డిపోలో అధునాతన టెక్నాలజీ ద్వారా అమలు చేస్తున్న డిజిటల్ పేమెంట్స్‌ను సోమవారం ఎండీ సజ్జనార్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఆర్‌టిసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ముషీరాబాద్ డిపోకు చెందిన ఏడుగురి (డ్రైవర్ కండక్టర్‌లు, హెడ్ ఆఫీస్‌కు చెందిన అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్) ఉద్యోగ విరమణ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా 29 సంవత్సరాలు డ్రైవర్‌గా విధులు నిర్వర్తించిన నరేందర్, హెల్పర్ యాదగిరిని ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించుకొని డిజిటల్ పేమెంట్స్ ద్వారా టికెట్ తీసుకుని బస్సులో ప్రయాణం చేసే విధంగా కొత్త కార్యక్రమం తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో మూడు నెలలుగా 16 -20 శాతం డిజిటల్ పేమెంట్స్ పూర్తి చేసినట్టు తెలిపారు. అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేల బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ పూర్తయిందన్నారు. దాని డేటా హెడ్ ఆఫీస్‌లో వెంటవెంటనే అప్‌డేట్ వస్తుందని చెప్పారు. ఆ బస్సులో ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది మహాలక్ష్మి ప్రయాణికులు అని తెలుస్తుందన్నారు. ఆదాయం ఎంత వస్తుందో కూడా హెడ్ ఆఫీస్‌లో వెంటవెంటనే చూసుకోవచ్చన్నారు. ఢిల్లీ మాదిరి ఇక్కడా కాలుష్యం ఉండకుండా ఈవీ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. హైదరాబాద్‌లో కొత్త కాలనీలకు ఓఆర్ఆర్ లోపల బస్సు రూట్‌లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యాలు పెంచేలా చేస్తున్నామని చెప్పారు. చెక్ పోస్టులపై కేంద్రం ప్రతిపాదనలో ఉందని.. నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. వాహన సారథిలో పది సంవత్సరాలుగా తెలంగాణ లేదని, తమ ప్రభుత్వం రాగానే ఎన్ఐసీ ద్వారా వాహన సారథిలోకి వచ్చామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రాసెస్ మార్చామని తెలిపారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు.

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో విశాఖపట్నం
M.O.P. 475/2023
బిట్వీన్
షేక్ రజాక్ ...పిటీషనర్
అండ్
కలకొండ శ్రీను వగైరాలు ...రెస్పాండెంట్లు
నోటీసు
టు
రెస్పాండెంట్ నెం. 2:
రతలవత్ జైపాల్, S/o. రతలవత్ లక్ష్మణ్ నాయిక్, డోర్ నెం. 2-35, బదంగ్‌పేట్, ఓల్డ్ విలేజ్ బాలాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ స్టేట్-500058
పై నెంబరు కేసులో వాది నష్టపరిహారం కోరి మీపై కేసువేసియున్నారు. సదరు పై పిటీషన్‌లో శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు మీరు అందు కొనని కారణంగా మీకు ఈపేపరు ప్రకటన ద్వారా మీయొక్క హాజరుకొరకు **తేది. 10-07-2025**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉదయం **గం॥10.30ని॥**లకు స్వయం గా గానీ, వకీలు గారి ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలియపర్చ వలెను. లేనియెడల పై పిటీషన్‌లో మీకు ఎటు వంటి అక్షేపణలు లేవని భావించి శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఆదేశముల మేరకు)
P. LAKSHMANA RAO &
B.D.V. PRASAD, Advocates
Visakhapatnam. **Cell:9440633565/98853 27472**

పాశమైలారం ఘటనపై గవర్నర్, సిఎం దిగ్భ్రాంతి

- నేడు సంఘటనా స్థలానికి రేవంత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాదం పై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అక్కడున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌ను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలపై ముఖ్యమంత్రి డీజీపీ, సీఎస్‌తో సమీక్షించారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరపున ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సిఎస్ రామకృష్ణారావు అధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సిఎస్, లేబర్ డిపార్టుమెంట్ పీఎస్, హెల్త్ సెక్రెటరీ, ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డిజిపిని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంగళవారం (నేడు) ఉదయం పది గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశమైలారంలో ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి వెళుతారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిశోర్‌ను కోరారు.

ఆశ్రిత గ్రూప్ నుంచి ఏరో విల్లాస్

హైదరాబాద్ : రియాల్టీ సంస్థ ఆశ్రిత గ్రూప్ కొత్తగా 'ఏరో విల్లాస్' మోడల్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. దీనికి ప్రముఖ కవి, దర్శకుడు తనికెళ్ల భరణి, ఆ సంస్థ ఎండి సత్యమూర్తి, డైరెక్టర్ శౌక్తిక్ రెడ్డి సలహాదారు పురుషోత్తం రెడ్డి, ఆర్కిటెక్ట్ మేఘన హాజరయ్యారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా, శంషాబాద్‌లోని సతంరాయి కాలనీలో ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఏరో విల్లాస్‌ను అందుబాటులోకి తెస్తున్నామని ఆ కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ రామచందర్‌రావు

- ఒకే నామినేషన్ దాఖలుతో ఏకగ్రీవం
- నేడు అధికారికంగా అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల పేర్ల ప్రకటన

హైదరాబాద్ బ్యూరో : బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్.రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన అధ్యక్ష పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషన్ పత్రాలను సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి శోభా కరంద్లాజే స్వీకరించారు. జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికల నామినేషన్లు కూడా స్వీకరించబడ్డాయి. రాజాసింగ్ కూడా అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసేందుకు వచ్చారు. ఆయనకు కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే సంతకం చేయడంతో నామినేషన్ దాఖలు చేయలేకపోయారు. అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవాలనే అధిష్టానం ఆదేశాలతో ఆయనకు పోటీగా ఎవ్వరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అయితే, మంగళవారం మన్నెగూడలోని వేద కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు.

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 54/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 1-1474, ఎస్‌బిఐ కాలనీ, మంగళగిరి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ టి. సాంబశివ రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 49/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **టి. సాంబశివ రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ టి. సాంబశివ రావ్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ టి. సాంబ శివ రావ్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ టి. సాంబశివ రావ్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 8-389, 8వ వార్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ జి. రామ సుబ్రమణ్యం యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 48/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్ లో నివాసం ఉంటున్న **శ్రీ జి. రామ సుబ్రమణ్యం** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ జి. రామ సుబ్రమణ్యం యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ జి. రామ సుబ్రమణ్యం వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ జి. రామ సుబ్రమణ్యం
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	ఇం.నెం. 4-50/42/ఎ, జయభేరి ఎన్‌క్లేవ్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
డా॥ గోలి నాగశైన రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 51/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్ లో నివాసం ఉంటున్న **డా॥ గోలి నాగశైన రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
డా॥ గోలి నాగశైన రావ్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు డా॥ గోలి నాగశైన రావ్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	డా॥ గోలి నాగశైన రావ్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	ఇం.నెం. 2-2-647/276, శ్రీనివాస నగర్ కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ మంచ విజయ మోహన్ రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 53/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **శ్రీ మంచ విజయ మోహన్ రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ మంచ విజయ మోహన్ రావ్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్- 500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ మంచ విజయ మోహన్ రావ్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ మంచ విజయ మోహన్ రావ్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 1-1474, ఎస్‌బిఐ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 52/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 8-631, 8వ వార్డు, గోలి లింగయ్య స్ట్రీట్, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
డా॥ పులిపాటి శ్రీధర్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 50/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్ లో నివాసం ఉంటున్న **డా॥ పులిపాటి శ్రీధర్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
డా॥ పులిపాటి శ్రీధర్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు డా॥ పులిపాటి శ్రీధర్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ పులిపాటి శ్రీధర్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	నివాసం: ఫ్లాట్ నెం. 1, దేవ్స్ అపార్ట్‌మెంట్, 10-3-30ఎ, స్ట్రీట్ నెం. 11, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ-500026.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.
కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

9న సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కారు
- యాజమాన్యాల కోసమే 4 లేబర్ కోడ్‌లు
- సంపన్నుల చేతుల్లోనే సంపద : కూనంనేని
- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి : జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఈ నెల తొమ్మిదిన నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు మద్దతునిచ్చాయి. ఈ సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చాయి. అనేక పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కుదిస్తోందని విమర్శించాయి. కార్మికుల హక్కులను కాలరాసి, యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెస్తోందని తెలిపాయి. సోమవారం హైదరాబాద్‌లోని సిపిఎం కార్యాలయం ఎంబి భవన్‌లో వామపక్షా పార్టీల నాయకులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.

సంపన్న భారత్... పేదల భారత్ : కూనంనేని

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశంలో సంపద అంతా కొద్ది మంది సంపన్నుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. దీంతో సంపన్నుల భారత్, పేదల భారత్‌గా రెండు భాగాలుగా దేశం విడిపోయిందని చెప్పారు. సంపద కేంద్రీకృతం కావడంతో అసమానతలు పెరిగిపోయాయని విమర్శించారు. దేశ సంపదలో పది శాతం సంపద మాత్రమే 80 శాతం ప్రజల వద్ద ఉందన్నారు. పది శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద కేంద్రీకృతమై ఉందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను పెట్టుబడిదారులు రాజ్యాంగ బద్ధంగా లూటీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పర్మినెంట్ ఉద్యోగులు తగ్గిపోతున్నారని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పెరిగిపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆవే విధానాలను అవలభిస్తోందని విమర్శించారు. ఆర్థిక వృద్ధిలో ప్రపంచంలో భారత్ నాలుగో స్థానంలో ఉందంటూ గొప్పలు చెప్పున్న పాలకులు, ప్రజల కొనుగోలు సూచికలో 164వ స్థానం, ఆకలి సూచికలో 101వ స్థానంలో ఎందుకు ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ కోట్లాది మంది కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. కేంద్రం విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ నెల తొమ్మిదిన తలపెట్టిన స్వారత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం : జాన్‌వెస్లీ

కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను బీజేపీ ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా మారుస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తున్నదని చెప్పారు. ఎనిమిది గంటల పనివిధానాన్ని 12 గంటల పని విధానానికి పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. దేశంలోని కార్మికులు, అసంఘటిత కార్మికులు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలంటున్నారని చెప్పారు. కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా జీతాలు రాకపోవడం వల్ల కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారని అన్నారు. కార్మికుల హక్కులను పూర్తిగా యాజమన్యాలకు అప్పగించడంలో భాగంగా కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తెస్తున్నదని విమర్శించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలే వ్యవసాయం చేసే పరిస్థితి వస్తుందన్నారు. దీంతో రైతులు ఆ భూముల్లోనే వ్యవసాయ కూలీలుగా మారే ప్రమాదమున్నదని అన్నారు. ఉపాధి హామీ చట్టం అమలు కోసం రూ.రెండు లక్షల కోట్లు అవసరం కాగా, కేవలం రూ.80 వేల కోట్లను మాత్రమే కేటాయించిందని చెప్పారు. పనిదినాలను తగ్గిస్తూ, నిధుల్లో కోత విధిస్తూ ఈ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల తొమ్మిదిన చేపట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం హన్మేష్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అధికార ప్రతినిధి సాదినేని వెంకటేశ్వరరావు, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్‌రాజా, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రయివేటుపరం చేస్తున్నదని విమర్శించారు. పెట్టుబడులను ఉపసంహరించి వాటిని ఉద్యోగులు వీఆర్‌ఎస్ తీసుకునేలా ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. కేంద్రం నిరంకుశ విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల తొమ్మిదిన జరిగే సమ్మెలో ప్రజలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కళవేణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంపై మహేశ్ కుమార్ గౌడ్ దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాశమైలారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం ఘటనపై ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో చిక్కుకుని తీవ్రంగా గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంపట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని కోరారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారికి సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎఐఎస్‌బిఒఎఫ్ అధ్యక్షుడిగా అరుణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా రూపమ్ రాయ్

- విజయవంతంగా ముగిసిన జనరల్ కౌన్సిల్

ప్రజాశక్తి - హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని అధికారుల ప్రాతినిధ్య సంస్థ అయినా ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్‌బిఒఎఫ్) హైదరాబాద్‌లో నిర్వహించిన ఆ సంస్థ 29వ వార్షిక జనరల్ కౌన్సిల్ సమావేశం విజయవంతంగా ముగిసినట్లు తెలిపింది. జూన్ 27 నుండి 29 వరకు జరిగిన ఈ సమావేశంలో ఎఐఎస్‌బిఒఎఫ్ అధ్యక్షుడిగా అరుణ్ కుమార్ బిషోయ్, ప్రధాన కార్యదర్శిగా రూపమ్ రాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2025-2028 కాలానికి గాను వారు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు, పరిశీలకులు హాజరయ్యారు. 17 సర్కిళ్ల నుండి వచ్చిన 700 మంది ప్రతినిధులు సహా పరిశీలకులతో దాదాపు 2000 మంది అధికారులు పాల్గొన్నారని ఆ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు వినయ్ ఎం టోన్సే, కిషోర్ కుమార్, సహదేవన్ రాధాకృష్ణన్‌ను సత్కరించారు. ఇతర ట్రేడ్ యూనియన్లకు సంబంధించి ఎఐబిఇఎ జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటాచలం, ఎన్‌సిబిఇ జనరల్ సెక్రటరీ ఎల్ చంద్రశేఖర్, ఎఐబిఒసి అధ్యక్షుడు ఆర్ శేఖరన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

పోలీసు ఉద్యోగంలో ఎన్నో సవాళ్లు

- ఆర్థిక అంశాల్లో క్రమశిక్షణ పాటించాలి
- రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవాలని రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఉద్యోగ విరమణ పొందిన 14 మంది పోలీస్ అధికారులను సోమవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సుదీర్ఘ కాలం పోలీసు శాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్‌తోపాటు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా ఉద్యోగ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిర, అడిషనల్ డిసిపి అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్‌రెడ్డి, సిఎఒలు అకౌంట్స్ సుగుణ, పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి, పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ట్రెజరర్ బాలరాజ్, డైరెక్టర్స్ సంగి వలరాజు, టేకుల రవీందర్ రెడ్డి, బి సువర్ణ పాల్గొన్నారు.

బిజెపికి రాజాసింగ్ రాజీనామా

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ భాజపాకి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ సోమవారం ఉదయం సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు. " నామినేషన్ వేయడానికి వెళ్లాను. దరఖాస్తు కూడా తీసుకున్నాను. జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారు. పార్టీలో ఉంటారా సస్పెండ్ చేయాలా అని హెచ్చరించారు. ముగ్గురు సభ్యులు నా దరఖాస్తుపై సంతకం చేశారు. ఇంకా ఏడుగురు సభ్యుల సంతకం అవసరం. దీంతో నామినేషన్ వేయడం కుదరలేదు. అందుకు కిషన్‌రెడ్డికి రాజీనామా లేఖ ఇచ్చి.. ఆమోదించాలని కోరాను. రాజాసింగ్ మా ఎమ్మెల్యే కాదు సస్పెండ్ చేయాలని స్పీకర్‌కు చెప్పాలని కిషన్‌రెడ్డికి చెప్పా. 2014 నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా" అని అన్నారు.

ఐఎస్‌ఎన్‌టి హైదరాబాద్ చాప్టర్ చైర్మన్‌గా సూర్యప్రకాశ్

హైదరాబాద్ : ఇండియన్ సొసైటీ ఫర్ నాన్ డెస్ట్రక్టివ్ టెస్టింగ్ (ఐఎస్‌ఎన్‌టి) హైదరాబాద్ చాప్టర్ 2025-16 సంవత్సరానికి తన కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. నగరానికి చెందిన పారిశ్రామికవేత్త సూర్యప్రకాశ్ గజ్జల ఈ చాప్టర్‌కి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. న్యూక్లియర్ ఫ్యూయల్ కంప్లెక్స్ ఎండి కొమల్ కపూర్ నుంచి సూర్యప్రకాశ్ అధికార బాధ్యతలు స్వీకరించారు.

నియోజకవర్గాలు, అనుబంధ విభాగాలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జిల నియామకం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో లోక్‌సభ నియోజకవర్గాలకు, పార్టీ అనుబంధ విభాగాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీలను నియమించింది. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో గత కొంత కాలంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ఎక్కడికక్కడ బలమైన పర్యవేక్షక వ్యవస్థను ఏర్పాటు చేసే అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఇన్‌ఛార్జీలను ప్రకటించారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలతో పాటు పార్టీకి అనుబంధంగా ఉన్న 22 విభాగాలకు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఇన్‌ఛార్జులుగా నియమించారు. 9 అనుబంధ విభాగాలకు ఇద్దరు చొప్పున నియమించగా, మిగిలిన విభాగాలకు ఒక్కొక్కరు చొప్పున బాధ్యతలు అప్పగించారు. అదే విధంగా ఒక్కో లోక్‌సభ నియోజకవర్గానికి ఒక ఉపాధ్యక్షునితో పాటు ముగ్గురు చొప్పున బాధ్యతలు చేపట్టనున్నారు. లోక్‌సభ నియోజకవర్గాలకు 68 మంది, అనుబంధ విభాగాలకు 31 మంది బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

మహిళా శిశు సంక్షేమ శాఖకు అదనపు నిధులివ్వండి

- కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవికి రాష్ట్ర మంత్రి సీతక్క విజ్ఞప్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో అమలు చేస్తున్న పథకాల కోసం మహిళా శిశుసంక్షేమ శాఖకు అదనపు నిధులివ్వాలని కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవిని రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) విజ్ఞప్తి చేశారు. సోమవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల వివరాలను అందజేశారు. ఆరోగ్యలక్ష్మి, పోషణ్ 2.0, సంక్షేమ అంగన్వాడీ వంటి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందని సీతక్క తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పిస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల జీతాల్లో కేంద్ర వాటాను పెంచాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ. 10,950, రూ.6450 చెల్లిస్తుండగా కేంద్రం తన వాటాగా నామమాత్రంగా కేవలం రూ. 2700, రూ.1350 మాత్రమే చెల్లిస్తుందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ మొత్తాన్ని పెంచాలని విన్నవించారు. దీంతోపాటు రాష్ట్రంలో 11 వేలకుపైగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాల నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు 200 ఎమ్ఎల్ పాలు అందిస్తున్నామనీ, త్వరలో చిన్నారులకు సైతం ఈ పథకాన్ని వర్తింపజేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందనీ, కేంద్ర ప్రభుత్వం తన వంతు సహకారం అందించాలని సీతక్క కోరారు. దీనికి కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో చేపడుతున్న పథకాలను అభినందించారు. అన్ని రాష్ట్రాల మహిళా శిశు సంక్షేమ మంత్రులు, అధికారులతో కలిసి తెలంగాణలో జాతీయ సదస్సు నిర్వహించి ఇక్కడి బెస్ట్ ప్రాక్టీస్‌ను ఇతర రాష్ట్రాలకు పరిచయం చేస్తామని తెలిపారు. కేంద్ర క్యాబినెట్‌లో చర్చించి అధిక నిధుల మంజూరుపై నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు.

సుల్తాన్‌పల్లిలోని 25.10 ఎకరాలు ప్రభుత్వానివే..

- సిసిఎల్ఎ కమిషనర్ ఉత్తర్వులు
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలోని 25.10 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గ్రామ మాజీ సర్పంచులు దండు ఇస్తారి, యాటకారి సిద్దేశ్వర్ శంషాబాద్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. సుల్తాన్‌పల్లి గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 129లోని 16.24 ఎకరాలు, 142లోని 8.26 ఎకరాలు బిల్లా దాఖలలో(ప్రభుత్వ భూమి) ఉంది. 1954-55లో ఆ భూమి బిల్లా దాఖల(ప్రభుత్వ భూమి)గా రికార్డుల్లో ఉందని, అయితే పి.ప్రభులింగం అనే వ్యక్తి ముగ్గురు కొడుకులయిన పి.నర్సింలు పి అశోక్, పి రవీందర్ ఆ భూమి వారసత్వంగా వచ్చిందంటూ 2005 జూన్‌లో పట్టాదారు పాసుపుస్తకాలు పొందారు. ఆ భూమిని కాసుల చంద్రశేఖర్‌గౌడ్, డి వెంకటేష్‌గౌడ్, టిఎల్ శ్రీనివాస్‌చారి, ఎ కృష్ణారెడ్డి, దీప్తి మౌనికకు అమ్మేశారు. అయితే 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిలో పేదలకు 60 గజాల చొప్పున ఇళ్లస్థలాలతో పాటు శ్మశానవాటికకు కూడా కేటాయించింది. అలాగే, ఆ భూమిలో ఉన్న బోడవానికుంట అభివృద్ధి కోసం రూ.2,71,331 నిధులు మంజూరు చేసింది. అయితే ఆ భూమి కాసుల చంద్రశేఖర్, దూరల వెంకటేష్‌గౌడ్‌తో పాటు మరికొందరు పట్టాదారు పాసుపుస్తకాలు పొంది కబ్జా ప్రయత్నం చేయడంతో గతంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ విషయంలో గ్రామ మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్, ఎం లక్ష్మయ్య సిసిఎల్ఎలో కేసు వేశారు. సుమోటోగా స్వీకరించిన సిసిఎన్ఎలో విచారణ చేపట్టారు. ఆ భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వానికి చెందుతుందని సిసిఎల్ఎ నవీన్ మిట్టల్ తీర్పు వెల్లడించారు. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమిని కాజేసే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకొని అక్కడ ప్రభుత్వ బోర్డులు పాతాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని గ్రామ మాజీ సర్పంచులు కోరారు. సుమారు రూ.150 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తీర్పు వెలువరించిన సిసిఎల్ఎ కమిషనర్, ప్రభుత్వ అధికారులకు, సహకరించిన గ్రామస్తులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ భూమి అంటూ తీర్పు వెలువరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎం లక్ష్మయ్య, ఎలుగని ప్రభాకర్‌గౌడ్, రాజుగౌడ్, జి మల్లికార్జున్, మైలారం రాజు, శ్రీశైలం, సిద్దయ్య, కావలి ఈశ్వర్, శివగౌడ్ రాఘవేందర్, సిద్ధికీ, మురళి, సాయి, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

సున్నం చెరువు ఆక్రమణల తొలగింపు

- విషతుల్యమైన నీటి దందాకు హైడ్రా బ్రేకులు
- విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై కేసు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ పరిధిలోని సున్నం చెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా వేగవంతం చేసింది. ఈ క్రమంలో ఫుల్ ట్యాంక్ పరిధిలో మిగిలిన ఆక్రమణలను సోమవారం తొలగించింది. విషతుల్యం అని తెలిసినా సున్నం చెరువు పరిసరాల్లో బోర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంది. పదుల సంఖ్యలో ఉన్న బోర్లను తొలగించడమే కాకుండా ట్యాంకర్లను సీజ్ చేసింది. బోర్లకు ఆనుకుని వేసిన షెడ్డులను కూడా తొలగించింది. పిసిబి ద్వారా నీటిని పరిశీలించి అక్కడి నీరు చాలా ప్రమాదకరమని వివరించినా పట్టించుకోకుండా నీటి దందా చేస్తున్న వారిపై కేసులు పెట్టింది. నీటి వ్యాపారం కొనసాగించడమే కాకుండా హైడ్రా విధులకు ఆటంకం కలిగిస్తున్న వెంకటేష్‌పై మాదాపూర్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వెంకటేష్‌ను పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు.

బోర్లను తొలగించిన హైడ్రా

బోరు బావుల నీరు విషతుల్యమని తెలిసినా వెంకటేష్ నేతృత్వంలో అక్కడ నీటి వ్యాపారం కొనసాగుతోంది. అతని షెడ్డులో పెద్దఎత్తున నగదును మాదాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిండికేట్‌గా నీటి వ్యాపారం చేయించడమే కాకుండా అక్కడే మందు పార్టీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు.

చకచకా చెరువు పునరుద్ధరణ పనులు

సున్నం చెరువు పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. కొన్ని దశాబ్దాలుగా రెండు మూడు మీటర్ల మేర పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను హైడ్రా తొలగించింది. చెరువులోకి మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలాలను ఏర్పాటు చేసింది. వర్షపు నీరు సులభంగా చేరేలా ఏర్పాట్లు చేస్తోంది. చెరువు చుట్టూ బండ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌లు నిర్మించే పనులకు శ్రీకారం చుట్టింది. చిల్డ్రన్స్ పార్కు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసి.. పరిసర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ వర్షాకాలంలోనే చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి హైడ్రా చకచకా పనులు సాగిస్తోంది.

విఆర్‌ఎలతో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

ఉద్యోగాలివ్వాల్సిందే

- జిఓ 81,85ను వెంటనే అమలు చేయాలి
- ఎన్నికల ముందిచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం తప్పదు : జూలకంటి
- సిసిఎల్ఎను ముట్టడించిన విఆర్ఎలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తాతల, తండ్రుల కాలం నుంచి గ్రామాల్లో సేవలందిస్తున్న చేస్తున్న తమను వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకుని భద్రత కల్పించాలని విఆర్ఎ వారసులు డిమాండ్ చేశారు. విఆర్ఎ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఛీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఎ)ను ముట్టడించారు. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. తెలంగాణ వ్యాప్తంగా వేలాది మంది విఆర్ఎలు తరలి వచ్చారు. పోలీసులు వారిని సిసిఎల్ఎ కార్యాలయంలోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విఆర్ఎలు రోడ్డుపైనే బైటాయించి నిరసనకు దిగారు. కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దాంతో సిసిఎల్ఎ కార్యాలయం ఆవరణలోని క్యాంటిన్ వరకు నిరసన కారులను పోలీసులు అనుమతించారు. అక్కడే ఉదయం 11.30 గంటల నుంచి 1.30 వరకు రెండు గంటల పాటు ఆంధోళన చేశారు. జిఓ నెంబర్ 81, 85 అమలు చేయాలి.... వీ వాంట్ జస్టిస్, మాకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు, జెండాలు, బ్యానర్లు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విఆర్ఎల జెఎసి కన్వీనర్ వంగూరి రాములును ఉదయం నుంచి బయటకు రాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అతని ఫోన్ లాక్కుని స్విచ్ఛాఫ్ చేశారు. తమ నాయకుణ్ని ధర్నా స్థలికి తీసుకొస్తేనే ఇక్కడి నుంచి కదులుతామని నిరసన కారులు తేల్చి చెప్పారు.



సామాజిక చైతన్య చిత్రాలు రావాలి

- వెంకటేశ్వరరావుకు ఆత్మీయ అభినందన సభ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విద్యారంగ ప్రగతికి కృషిచేసే 'చదువుకోవాలి' సినిమాను నిర్మించి, గద్దర్ అవార్డు పొంది అందరికీ ఆదర్శంగా దర్శక, నిర్మాత, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ఎం.వెంకటేశ్వరరావు నిలిచారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. హరిహర ఫౌండేషన్, తెలంగాణా భాషా సాంస్కతిక శాఖ ఆధ్వర్యంలో గద్దర్ అవార్డు గ్రహీత ఎం వెంకటేశ్వరరావు సోమవారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందనసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మంచి చిత్రాలు రావాలనీ, సామాజిక అంశాలపై చిత్రాలు తీయాలని అభిప్రాయపడ్డారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో డ్రగ్స్, మద్యపాన వినియోగం పెరిగి పోయిందనీ, వీటి నివారణకు సినిమాలు రూపొందించాలని కోరారు. వనపర్తి ప్రాంతానికి చెందిన వెంకటేశ్వరరావు తెలంగాణా నుంచి విద్యకోసం ఒక మంచి చిత్రం రూపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవడం విశేషమన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు మాట్లాడుతూ 'చదువుకోవాలి' లాంటి ఉత్తమ చిత్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గద్దర్ అవార్డును ప్రత్యేకంగా ఇచ్చి ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికష్ణ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాసగౌడ్, పిసిసి రాష్ట్ర నాయకులు రమ్యారావు, ఒమేగా విద్యా సంస్థల అధిపతి ఎన్ నాగమోహనరెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్‌రావును అభినందించారు. నాగమోహన్‌రెడ్డి ఈ చిత్రానికి రూ. 50 వేల సహాయాన్ని అందించారు. జెఎన్‌టియు మాజీ విసి డిఎన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ ఉత్తమ చిత్రం తీసిన వెంకటేశ్వరరావును అభినందించారు. హరిహర ఫౌండేషన్ అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు, రాష్ట్ర ఫార్మసీ కళాశాలల సంఘ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె రామదాస్ తదితరులు పాల్గొన్నారు. చిత్ర దర్శకులు వెంకటేశ్వరావుతోపాటు నటి దేశరాజు లలిత, సహ నిర్మాత పవన్‌సాయి, కో డైరెక్టర్ సాయిశ్వేతను సత్కరించారు.